

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 14 జనవరి 2026










- మహిళలకు ముగ్గుల పోటీ
- చిన్నారులకు పలు పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేసిన సీఎం, సీఎం సతీమణి భువనేశ్వరి

## నారావారిపల్లెలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

చంద్రగిరి, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీఎంతో పాటు అతని కుటుంబ సభ్యులు పాల్గొని వివిధ రకాల క్రీడలను వీక్షించారు. జిల్లా, చంద్రగిరి మండలం, నారా వారిపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహణ...మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. మహిళలు పోటీపడి రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభ ప్రదర్శన జరిగింది. సంక్రాంతిని పురస్కరించుకొని పూర్ణకుంభం, హరిదాసు చిత్రాలు వంటి సంక్రాంతి ప్రతీకలు ముగ్గుల రూపంలో మహిళలు వేశారు. ఈ ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిగతా 2లో..

### చిన్నారుల కోసం వివిధ రకాల గ్రామీణ క్రీడల పోటీలు నిర్వహణ

నారావారిపల్లెలో పిల్లల కోసం ప్రత్యేకంగా పలు గ్రామీణ కెడ పోటీలను నిర్వహించారు. పిల్లల కోసం పోటాపోటీగా గ్యాదరింగ్, బెలూన్ గేమ్, గిన్నీ బ్యాగ్ వాకింగ్, మ్యూజికల్ చెయిర్స్, లెమన్ ఇన్ స్పూన్, టెయిల్ పికింగ్, సెల్ఫ్ డిఫెన్స్ వంటి ఆటలు వయస్సు వారీగా అధికారులు నిర్వహించారు. పిల్లలు క్రీడలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## చిత్తూరు జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

- జల్లికట్టు, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు
- చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరిక



**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, పోలీసు కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి పండుగలు శుభాకాంక్షలు అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, తెలియజేశారు. తెలుగుదనాన్ని ప్రపంచానికి చాటే ఈ పండుగ ప్రతి ఇంటా సుఖశాంతులు నింపాలని కోరుకుంటున్నాను" అని ఎస్పీ పేర్కొన్నారు. పండుగ సందర్భంలో జల్లికట్టు, కోడి పందేలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలపై పటిష్ట నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు. 2లో



## హెల్మెట్ ప్రాణకవచం.. నిర్లక్ష్యం మృత్యుపాశం

ఎం.వి.ఐ సుప్రియ

వివరాలు 2లో

## అనుమతులు లేకుండా దోచుకునేందుకే ఎత్తిపోతల పథకం..



### ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్** రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం దోచుకునేందుకే పనులు చేపట్టారని గూడూరు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం ఉదయం కండలేరు ప్రాజెక్ట్ సందర్శన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ దోపిడీ పూర్తికాగానే ఎన్జీటీ పేరుతో చేతులెత్తేసిన వైసిపి ప్రభుత్వం నేడు చంద్రబాబునాయుడిపై అబాండాలు వేస్తున్నట్లు ఆరోపించారు. నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అయితే కొనసాగిస్తున్నది చంద్రబాబు నాయుడు అని నీటి యాజమాన్యంపై కనీస అవగాహన లేని వైసీపీ నేతలు డ్యాంల వద్ద పొలిటికల్ మిగతా 2లో..





## ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవని చిత్తూరుకు విస్తరణ

- సీహెచ్‌సీలో డిజి నెర్వ్ సెంటర్‌ప్రారంభం
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన
- నారావారిపల్లెలో స్కిల్ బిల్డింగ్ సెంటర్ సహా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం
- సంక్రాంతి పండుగ వేళ స్వగ్రామం, తిరుపతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ముఖ్యమంత్రి

5లో

*చంద్రగిరి, మేజర్‌న్యూస్:* ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలట్ గా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ డిజిటల్ హెల్త్ రికార్డుల సేవల్ని చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లెలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సంజీవని ప్రాజెక్టును విస్తరించేలా డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబ సభ్యులతో సహా నారావారిపల్లెకు వెళ్లిన సీఎం ఇవాళ స్వగ్రామం సహా తిరుపతిలలో వేర్వేరు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న సీఎం

మొదటిపేజీ తరువాయి



**క్రీడా ప్రాంగణంలో పోటీలను వీక్షించిన ప్రముఖులు:**
నారావారిపల్లెలో పిల్లల కోసం క్రీడా పోటీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరి, యువ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మిణి, ఎంపీ భరత్, ఆయన సతీమణి తేజస్విని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శాప్ చైర్మన్ అమ్మినేని రవి నాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు వీక్షించారు.

**బహుమతుల పంపిణీ**
పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు బహుమతుల పంపిణీ చేశారు. ముగ్గుల పోటీ, చిన్నారికి నిరూపించిన తొలి రకాల పోటీల్లో గెలుపొందిన మహిళలకు చిన్నారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సీఎం సతీమణి నారా భువనేశ్వరి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మహిళలను చిన్నారులను ముఖ్యమంత్రి అయిన సతీమణి అభినందించారు. అందరితోను ఆప్యాయంగా మాట్లాడు తూ వారి యొక్క క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పలువురు ఎమ్మెల్యేలు అధికారులు నారావారిపల్లెకి రావడంతో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ పండుగ వాతావరణం ఉట్టిపడింది.

## అనుమతులు లేకుండా దోచుకునేందుకే ఎత్తిపోతల పథకం

మొదటిపేజీ తరువాయి



డ్రామాలు వేస్తారా అంటూ విమర్శలు గుప్పించారు. ఇరిగేషన్ పేరు ఎత్తే అర్హతే వైసీపీ నేతలకు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ. 25 కోట్లు ఫైన్ చెల్లించి చేతులు కాల్చుకుందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడిని రాయలసీమ ద్రోహి అంటూ ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అది ఎంతమాత్రం నిజం కాదన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ముచ్చుమర్రి ప్రాజెక్టును కొనసాగించివుంటే ఈ పరిస్థితే వచ్చుండేది కాదన్నారు. చంద్రబాబు నాయుడికి పేరొస్తుందనే కక్షతో ముచ్చుమర్రి ప్రాజెక్టును మూలన పెట్టేశారని విమర్శించారు. నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని తెలుగు గంగ ప్రాజెక్టుతో కృష్ణా – పెన్నా నదులను అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎంతో అనుభవం కలిగిన ఇంజనీర్ శివరామకృష్ణయ్య సమష్టిగా కృషి చేసి మద్రాసుకు తాగునీరు, రాయలసీమకు సాగు, తాగునీరు అందించేలా రూపకల్పన చేశారని తెలిపారు. సోమశిల, కండలేరు జలాశయాల పేరు ఎత్తే అర్హతే వైసీపీ నేతలకు లేదని నీటి యాజమాన్యంపై అవగాహన ఉందా అని ప్రశ్నించారు. వీరి నిర్వాహంతో గూడూరు డివిజన్ తో పాటు కావలి ప్రాంతంలో 3.50 లక్షల ఎకరాలను బీడు పెట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, ఏపీ కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ నేత ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, గునుకుల కిషోర్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### హెల్మెట్ ప్రాణకవచం..

## నిర్లక్ష్యం మృత్యుపాశం

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే అంశంపై మంగళవారం అన్నా క్యాంటీన్ నుండి ముడెప్ప సర్కిల్ వరకు బైక్ ర్యాలీ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎం వి ఐ సుప్రియ మాట్లాడుతూ 70 శాతం రోడ్డు ప్రమాద మరణాలకు హెల్మెట్ లేకపోవడమే కారణం అని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని ఒక భారంగా భావించకూడదని, అది మీ కుటుంబానికి ఇచ్చే భరోసా అన్నారు .వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం వల్ల సంపూర్ణ రక్షణ లభిస్తుందని. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ ఆఫీస్ సిబ్బంది వాహందారులు పాల్గొన్నారు.

## వందేభారత్ రైళ్లను కుప్పంలో ఒక్క నిమిషం పాటు నిలుపుదల చేయాలని వినతి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మీదుగా వెళుతున్న అన్ని ముఖ్యమైన ఎక్స్ప్రెస్ రైళ్లను, వందే భరత్ రైళ్లను కుప్పంలో ఒక్క నిమిషం పాటు నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం దక్షిణ పశ్చిమ రైల్వే కార్యాలయంలోని డివిజనల్ రైల్వే మేనేజర్ అశ్రోష్ కుమార్ సింగ్ కలిసి సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే కొన్ని ముఖ్యమైన ఎక్స్ప్రెస్ రైళ్లు కుప్పంలో నిలుపుటకు అవకాశాలు ఉన్నాయని రైల్వే శాఖ వారు లేఖ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా కుప్పం మీదుగా వెళ్తున్న మదురై , చెన్నై వందే భరత్ రైళ్ళను, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న బెంగళూరు విజయవాడ వందే భారత్ రైలును కుప్పంలో నిలపాలని కోరడమైనదని తెలిపారు. దీనితోపాటు మధ్యాహ్నం, సాయంకాలంలో సమయంలో బంగారపేటలో చాలా సమయం వృధాగా నిలుస్తున్న రోజువారి ఉద్యోగస్తుల సౌకర్యార్థం, బంగారు పేట్ పుష్పుల్ రైలును కుప్పం వరకు పొడిగించాలని కుప్పం పుష్పుల్ రైలును మల్లనూరు వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనిపై రైల్వే అధికారులు స్పందిస్తూ కుప్పంలో ముఖ్యమైన రైళ్లు నిలుపుటకు ప్రతిపాదించిన జాబితాని ఢిల్లీలోని రైల్వే బోర్డు పంపించడం జరిగిందన్నారు. అక్కడి నుండి అనుమతులు రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. వందే భారత్ ఇతర ముఖ్య రైళ్లు నిలుపుటకు కృషి చేస్తామని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మజ, అరుణ, అనిత, పంచాక్షరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

ఇటువంటి కార్యకలాపాలు చట్ట విరుద్ధమైనవే కాకుండా మూగజీవా లపై హింసకు దారితీస్తాయని స్పష్టం చేశారు.“జిల్లాలో కోడి పందేలు, జల్లికట్టు జరిగే పరిస్థితి లేకుండా కఠిన చర్యలకు వెనుకాడం లేదు” అని తెలిపారు.కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే గేమింగ్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు అనిమల్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, పాత నేరస్తులపై ఇప్పటికే ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్టు తెలిపారు. పందేలు నిర్వహించేందుకు భూములు, స్థలాలు అందుబాటులోకి ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, మండలాల్లో తహసీల్దార్, ఎస్ఐలు, జంతు సంక్షేమ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ మార్గదర్శకాలు ఇచ్చారు. అటు ఆటోలలో లౌడ్స్పీకర్ల ద్వారా ప్రజలకు చట్టవ్యతి రేకతపై ప్రచారం కొనసాగించాలని సూచించారు. సంక్రాంతిని కుటుంబ సమేతంగా శాంతియుతంగా జరుపుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూ రంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఏ ప్రాంతంలోనైనా కోడి పందేలు, జల్లికట్టు, పేకాట నిర్వహణ జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే డయల్-112 లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9440900005 కు సమాచారం అందించాలని కోరారు.“సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి” అని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

## శ్రీజ మిల్క్ డైరీ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** శ్రీజ మిల్క్ డైరీ ఆధ్వర్యంలో యర్రావారి పాలెం డైరీ పరిధిలోని తెట్టుపల్లి గ్రామంలో మహిళలు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, స్కూల్ పిల్లల కోసం వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మహిళలకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం సహకారంతో శ్రీజ మేనేజర్ భాస్కర్ రెడ్డి, పిఐబి ఎగ్జిక్యూటివ్ కేశవ, సూపర్వైజర్ శివప్రసాద్ చీరలను బహుమతులుగా అందజేశారు. అదేవిధంగా ఆటల పోటీల్లో గెలుపొందిన స్కూల్ పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్కూల్ బ్యాగులను బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ రైతులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇలాంటి సంక్రాంతి సంబరాలను నిర్వహించిన శ్రీజ సంస్థకు, అలాగే బహుమతులుగా చీరలను అందించిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఐక్యతను పెంపొందించడానికి దోహద పడుతుందని తెలిపారు.

## కోడిపందేలు, పేకాట నిషేధం.. ఎస్సై కె.బి.చందన ప్రియ



**బైరెడ్డిపల్లి, మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బైరెడ్డిపల్లి మండలంలో కోడిపందేలు, పేకాట పూర్తిగా నిషేధమని స్థానిక ఎస్సై కె.బి.చందన ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందేలు లేదా పేకాట నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను శాంతియుతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా కోడిపందేలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షిత వాతావరణంలో సంక్రాంతి పండుగలను నిర్వహించుకోవాలని తెలిపారు

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం సరైనది కాదు

### - కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్ బత్తెయ్య నాయుడు



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలంలో మేర్లపాక, కొత్త కండిగా, మన సముద్రం, బండారపల్లి తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాలల్లో పర్యటించారు. ప్రజలతో మమేకమై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకాన్ని మార్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వాటి వివరాలు అక్కడ ప్రజలకు తెలియజేస్తూ, దాని ద్వారా పేద, బడుగు ,బలహీన వర్గాలకు ఆర్థికంగా బలపడే అవకాశాలు తగ్గిపోతాయని, ప్రభుత్వ కార్పోరేట్ సంస్థలకు 14,50,000 కోట్లను కార్పోరేట్ సంస్థలకు ధారా దత్తం చేశారని, గ్రామీణ పథకాన్ని నీరుగాచె దిశగా పార్లమెంటులో జి-రామ్ బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదం పొందారుని, మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలు మీద ఈడి కేసులును, ఇన్కమ్ టాక్సు సిబిఐ దాడులను ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు మీద ప్రయోగిస్తూ, వాళ్ల స్వల్ప ప్రయోజనాలు కోసం ప్రతిపక్షాలు మీద దాడులు చేస్తూ ప్రతి ఎన్నికలలో లక్షలు కోట్లు విచ్చరించి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి గెలుస్తున్నారని, ఇది ప్రజలు తెలుసుకునే రోజు వస్తుందని అప్పుడు మోడి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం తెలియజేస్తారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో; తిరుపతి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్; జనార్దన్ రెడ్డి, వెంకట ముని, శివయ్య, గోపి, నాగూర్ అయ్యా, కే. మునయ్య, పీ .మోహన్, పోలమ్మ, శంకరయ్య, ఏ. రమణయ్య, చెంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## సుగాల మిట్ట గుట్టలను తవ్వేస్తున్న మట్టి మాఫియా

**– హిటాచిని అదుపులోకి తీసుకున్న రెవెన్యూ అధికారులు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మిట్ట చింత వారి పల్లి పరిసర ప్రాంతమైన సుగాల మిట్ట ప్రాంతంలోని గుట్టలను సైతం మట్టి మాఫియా దారులు వదలకుండా త్రవేస్తున్న రని, పరిసర ప్రాంత ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.పుంగనూరు ఎం ఆర్ ఓ రాము మంగళవారం గుట్టలను తవ్వి మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తన సిబ్బందిని ఆదేశించారు. సుగాల మిట్ట నుండి మదనపల్లి వెళ్లే రోడ్డుకు ఆనుకుని ఉన్న రెండు గుట్టల మధ్య త్రవ్వడానికి ఏర్పాటు చేసుకున్న హిటాచిని రెవెన్యూ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఎం ఆర్ ఓ ఆదేశాల మేరకు పంచాయతీ విఆర్ఓ స్వర్ణలత, ఆజాద్ ను హిటాచి సీజ్ చేసి, మట్టి దందాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ తయారు చేయవలసిందిగా కోరారు. ఎం.ఆర్.ఓ రామును వివరణ కోరగా: ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టలు, చెరువులు, వాగులు, వంకలలో మట్టి నీ తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.

## వేప చెట్టు నుండి పాలు ప్రవాహం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వేప చెట్టు నుండి పాలు కారుతున్న సంఘటన మండలంలోని చింతలగుంట సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ చింతలగుంట గ్రామ సమీపంలో వేప చెట్టు నుండి పాలు కారుతున్న దృశ్యాన్ని గ్రామస్తులు చూసినట్లు తెలిపారు. పాలు ప్రవాహం లాగా రావడంతో అంతా దైవ మహిమ అని పలువురు పాలు నుచూసి భక్తితో చెంపలు వేసుకుంటున్నారు. దైవ మహిమగల వేపచెట్టును పలువురు పూజించడానికి ప్రయత్నించారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు-ఎస్ఐ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వెదురుకుప్పం ఎస్సై నవీన్ బాబు హెచ్చరించారు. సంక్రాంతి పండుగను మండల ప్రజలు దరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు.. పండుగల సమయంలో ఎవరైనా కోడిపందాలు, జూదం, జల్లికట్టు లాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పండుగల సందర్భంగా వాహన శోధకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నెమ్మదిగా ప్రయాణించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. మండలంలో పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినట్లు ఎస్సై వివరించారు.



## మొలగనూరు లో వాటర్ ప్లాంట్ స్థల పరిశీలన



**వాకాడు, మేజర్‌న్యూస్ :** వాకాడు మండలం మొలగనూరు గ్రామంలో మంగళవారం వాటర్ ప్లాంట్ నిర్మాణమునకు అవసరమైన స్థలాన్ని తహసిల్దార్ సయుద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్ పరిశీలించారు. మొలగనూరు గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని ఇటీవల ప్రజాదర్బార్ కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యేని వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని తెలియజేయడంతో ఎమ్మెల్యే స్పందించి అధికారులకు స్థల పరిశీలన చేయాలని సూచించడంతో స్థలం పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. అధికారులు వెంట వీఆర్వో శ్రీనివాసులు సిబ్బంది ఉన్నారు.

## మహిళల అభివృద్ధి కోసమే పెరటి కోళ్ళు పంపిణీ



**వాకాడు, మేజర్ న్యూస్:**వాకాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం వెలుగు ఏపీఎం పోలమ్మ ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ల చేతుల మీదుగా పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా పొదుపు మహిళలు జీవనోపాధి పెంపొందించుకోవాలని తెలిపారు, ఈ కోళ్ల పెంపకం ద్వారా లాభాలు ఆర్జించి కుటుంబాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. వాకాడు మండలం వెలుగు ఏపియం పోలమ్మ మాట్లాడుతూ మండలంలోని పొదుపు గ్రూపు సభ్యులకు 100 యూనిట్లు పెరటి కోళ్లను సీసీలకు, వివో ఎజలా ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమణమ్మ, సరోజనమ్మ, గున్నయ్య, రమణయ్య, వివో ఏ లు ఉన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక భారత దేశం : ఎంపీ దగ్గుమళ్ళ

**– ప్రకృతిని ఆరాధించే పండుగే సంక్రాంతి**
**– ఆచార వ్యవహారాలను ఆరాధించే గొప్ప సియం చంద్రబాబు నాయుడు**
**– తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి ఎంపీ శుభాకాంక్షలు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంస్కృతి, సంప్రదాయాలకు భారత దేశం ప్రతీక అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివిధ సంస్కృతులు, భాషలు, మతాలు, ఆచారాల సమ్మేళనమన్నారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏటా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పర్వదినాన్ని తన సొంతూరు నారావారి పల్లెలో జరుపుకుంటూ.. "సంక్రాంతి" పండుగ వైశిష్ట్యాన్ని భావితరాలకు తెలియజేస్తున్న స్ఫూర్తి ప్రదాత అని ఆయన కొనియాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం ఏ.పి. సియం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా, ఐ.టీ.శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగు ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలందరికీ మూడు రోజుల సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఎంపీ. ఈ సంక్రాంతి అందరిలోనూ నూతన వెలుగులు తీసుకొస్తుందనీ ఆయన కాంక్షించారు. మానవునిలో నూతన ఉత్తేజాన్ని నింపేవి పండుగలన్నారు. ఆధ్యాత్మికంగానూ, సంస్కృతి సాంప్రదాయాలను తెలియజెప్పడంలోనూ, అలాగే మనిషి మూలాలు, ఉనికిని ఈ పండులు ప్రతిబింబిస్తాయని చిత్తూరు ఎంపీ వివరించారు.

## తిరుమలలో లగేజీ కౌంటర్ తరహాలో పాద రక్షల కౌంటర్లు

**– పాద రక్షలు నిర్వహణకు QR కోడ్ ఆధారిత ఆధునిక వ్యవస్థ**
**– టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి**



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో లగేజీ కౌంటర్ల తరహాలో ఆధారిత పాద రక్షల నిర్వహణ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం వద్ద మంగళవారం ఉదయం ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన Q R కోడ్ ఆధారిత పాద రక్షలు కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ తిరుమల కొండపై భక్తులు ఎదుర్కొంటున్న పాద రక్షల నిర్వహణ సమస్యకు శాశ్వత పరిష్కారంగా టీటీడీ Q R కోడ్ ఆధారిత ఆధునిక పాద రక్షల నిర్వహణ వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 వద్ద పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ విధానం అద్భుత ఫలితాలు ఇవ్వడంతో, తిరుమలలోని పలు ప్రాంతాల్లో ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ విధానంలో భక్తులు తమ పాద రక్షలను కౌంటర్ వద్ద అప్పగించగానే వారికి Q R కోడ్‌తో కూడిన స్లిప్ ఇస్తారని, ఆ స్లిప్‌లో పాద రక్షల సంఖ్య, సైజు, ర్యాక్ నంబర్, బాక్స్ నంబర్, నిల్వ చేసిన స్థానం వంటి పూర్తి వివరాలు ఉంటాయని తెలిపారు. భక్తులు తిరిగి వచ్చి ఆ స్లిప్‌ను స్కాన్ చేయగానే పాద రక్షలు ఉన్న ఖచ్చితమైన స్థానం డిస్‌ప్లే అవుతుందని, తద్వారా అతి తక్కువ సమయంలోనే భక్తులకు పాద రక్షలు తిరిగి అందజేయడం జరుగుతోందని అదనపు ఈవో తెలిపారు.ఈ వ్యవస్థ అమలుతో ఇప్పుడు దాదాపు 99 శాతం భక్తులు తమ పాద రక్షలను తిరిగి పొందుతున్నారని, గతంలో గుట్టలుగా పడిపోవడం వల్ల సుమారు 70--80 శాతం మంది భక్తులు పాద రక్షలు వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ తమ CSR కార్యక్రమంలో భాగంగా పూర్తి స్థాయిలో అమలు చేస్తోందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం, తిరుమల స్వచ్ఛత దృష్ట్యా ఇది దేశంలోనే ఆలయ పరిపాలనలో ఒక అత్యుత్తమ వ్యవస్థగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భక్తులు తమ పాద రక్షలను ఎక్కడ పడితే అక్కడ వదలకుండా, నిర్దేశిత కౌంటర్లలోనే డిపాజిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తిరుమల పరిశుభ్రత, మెరుగుపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.సత్య నారాయణ, ఇతర టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంసిఆర్ జన్మదిన వేడుకలు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు మన్యం చంద్రారెడ్డి (ఎంసిఆర్) 59వ జన్మదిన వేడుకలు మంగళవారం తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. పద్మావతి పురం నుంచి లక్ష్మీపురం సర్కిల్ మీదుగా చంద్రారెడ్డి నివాసం వరకు భారీ సంఖ్యలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బైక్ ర్యాలీలో యువకులు పార్టీ జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో పాల్గొని నినాదాలు చేస్తూ ర్యాలీని ఉత్సాహంగా కొనసాగించారు. నగరంలోని ప్రధాన రహదారులపై ర్యాలీ సాగడంతో కొంతసేపు సందడి నెలకొంది. అనంతరం చంద్రారెడ్డి తన నివాసంలో కేక్ కట్ చేసి శ్రేయోభిలాషుల అభినందనలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి తిరుపతి నగరానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా హాజరై చంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు చంద్రారెడ్డి అని పలువురు నేతలు ప్రశంసించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, తనపై అభిమానంతో జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## జగన్ రెడ్డికి పరమత సహనం లేదు

**– టీడీపీ నేతలు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మంపై దాడులే లక్ష్యంగా ఆలయాల్లో విధ్వంసం సృష్టిస్తూ, దేవాలయాలు పవిత్రత దెబ్బ తీసే కుతంత్రాలకు పాల్పడుతున్న జగన్ రెడ్డి ముఠాకు పరమత సహనం లేదని వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. వారు మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉన్నప్పుడు అంతర్వేది నృసింహస్వామి ఆలయ రథం తగలబడినప్పుడు గాని, 400 ఏళ్ళ చరిత్ర కలిగిన విజయనగరం జిల్లా రామతీర్థం బోడికొండ రామాలయంలో రాముడి విగ్రహం తల తొలగించినప్పుడుగాని, పిఠాపురంలో దేవతా విగ్రహాలను ధ్వంసం చేసినప్పుడు గాని, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో రథానికి ఉండే మూడు వెండి సింహాలను దొంగిలించినప్పుడుగాని జగన్ రెడ్డి కనీసం స్పందించకుండా హైందవ జాతిని తీవ్రంగా అవమానించాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, మణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి... అంతా భ్రాంతే

**పండుగల్లో కనిపించని డూ డూ బసవన్నల జాడ**

**వినిపించని హరిదాసుల కీర్తనలు**

**ఎగరని పందెం కోళ్లు... పిండి వంటలకు దూరం**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కరోనా రక్కసి ప్రజలపై పంజా విసరడంతో ప్రపంచమంతా గజగజలాడి పోయింది. పండుగలు, పబ్బాలకు ప్రజలను దూరం చేసింది. దీంతో గత ఆరు సంవత్సరాలుపాటు సంక్రాంతి పండుగ శోభ రాను రాను మసకబారుతోంది. సంక్రాంతి పండుగ అంటేనే చెవులు కోసుకునే రోజులు నానాటికి కనమరుగవుతున్నాయి. సంవత్సరంలో ఏకంగా మూడు రోజులు వరుస పండగలు రావడం, ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం చోటు చేసుకునేది. హరినామ కీర్తనలు హరిదాసులు వినిపించే వారు కరువయ్యారు. తెల్లవారేసరికి ప్రతి గుమ్మం ఎదుట సన్నాయిలతో డూ డూ బసవన్నలు ప్రత్యక్షం అయ్యేవారు. ఇంటి గుమ్మం ఎదుట ఆవుపేడతో గొబ్బెమ్మలను మహిళలు అందంగా తీర్చిదిద్దడం, మూడు రోజులు ఇళ్లల్లో అందమైన ముగ్గులతో మహిళలు మునిగి తేలడం, వీధులంతా పోటీలతో కూడిన అందమైన ముగ్గులు వేయడం, ప్రతి గ్రామ పొలిమేరల్లో నల్లేరు, తంగేడు పూలు, పిండి పూలు, మామిడి ఆకులతో కూడిన ద్వారాలు ఏర్పాటు చేయడం, చిన్న పెద్దలు కొత్త బట్టలతో మూడు రోజులు కనిపించడం, సుదూర ప్రాంతాలనుండి స్థిరపడినవారు సైతం తమ సొంత గ్రామాలకు చేరుకొని పండుగలు చేసుకోవాలని రావడం పరిపాటి. పశువులకు కొమ్ములు చెక్కి రంగులు వేయడం, కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహించి సంక్రాంతి పండుగను చాటి చెప్పే వారు. మూడు రోజులు పల్లెలు అంతా పండుగ వాతావరణంలో కళకళలాడుతూ ఉండేవి. మారిన పరిస్థితులు యువతలో మార్పు రావడం పాశ్చాత్య దేశాల సంస్కృతులను ఆపాదించడం గ్రామాల్లో సంక్రాంతి పండుగ వాతావరణం సన్నగిల్లుతోంది. పండగ నెల పెట్టింది అనగానే ప్రతి రైతు తమ కుటుంబంలోని కుటుంబీకులకు కొత్త బట్టలు కొనుగోలు చేయడంలో మునిగిపోయేవారు. బట్టలు కుట్టించుకోవడానికి దర్జీల ఇంటి ఎదుట కాపుకాసే వారు. తెల్లవారు జామున గ్రామాల్లో భజన కార్యక్రమాలతో మునిగిపోయేవారు. తెల్లవారేసరికి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యేవారు. మంచుకు దుప్పట్లు కప్పుకుని పొలాల వద్దకు వెళ్లి వరిపైరుకు నీరు పెట్టి ఇంటికి చేరుకోవడం రైతులకు పండుగ నెలలో ఎంతో ఆనందాన్ని ఇచ్చేదని పెద్దలు చెప్పేవారు. సంక్రాంతి పండుగల్లో మొదటిరోజు భోగి మంటలను పెద్ద ఎత్తున వేస్తారు. చిన్న, పెద్దలు వ్యవసాయపు పొలాల వద్దకు వెళ్లి సేకరించిన చెత్తను, పెద్ద పెద్ద మొక్కలను సేకరించి ఇంటి వద్ద దాచేవారు. వాటిని భోగి మంటలు వేసి సంతోషాన్ని వ్యక్తం చేసేవారు. మకర సంక్రాంతి రోజున పితృదేవతలకు సంతర్పణ వదలడం పరిపాటి. మూడవరోజు సూర్యపొంగల్ పెట్టి నమస్కారాలు చేసుకునేవారు. సాయంత్రం గ్రామ పొలిమేరల్లో ఉన్న ఆలయాలకు వెళ్లి పొంగళ్లు పెట్టి తమ భక్తిని చాటి చెప్పేవారు. అదే రోజు పశువులను అందంగా తీర్చిదిద్ది పందాలను నిర్వహించేవారు. సంక్రాంతి పండుగ నాలుగు రోజులు కుటుంబీకులతో ఆనందంగా గడిపి తిరిగి తాము చేస్తున్న ఉద్యోగాలకు, ఉపాధి పనులకు వెళ్లాలంటే అయిష్టంగానే వెళ్తుండేవారు. ఇంత సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగ రాను రాను ఉనికి కోల్పోతుంది. తరతరాల నుండి సంక్రాంతి పండుగ అంటే సంబరాలతో కూడుకున్న పండుగ అర్థం తెచ్చేవిధంగా భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా అందరూ కలిసిమెలిసి పండుగలను వైభవంగా జరుపుకోవాలని పూర్వీకులు, పెద్దలు తెలియజేస్తున్నారు.











## జిల్లా ప్రజలందరికీ, పోలీస్ కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐక్యత నింపాలని ఆయన ఆకాంక్షించారు. భోగి పండుగ భోగభాగ్యాలను, సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాలను, కనుమ పండుగ కమ్మని కనువిందులను అందించాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిమళం వెదజల్లేలా ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ సుహృద్భావ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.





## శ్రీరామలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి తెలిపారు. ఉన్నత విద్యతోపాటుగా విద్యార్థులు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగలా విశిష్టతను తెలుసుకొని కొనసాగించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. భోగి పండుగతో చెడును అంతం చేసి మంచి బాటను ఎంచుకోవడం, సంక్రాంతి పండుగ ఆరుగాలం పండించిన పంటలు ఇంటికొచ్చే ఆనందోత్సవాన్ని తెలుపుతుందన్నారు. భారతీయ సంస్కృతిలో పశువులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేయడానికి కనుమ పండుగను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. సాంప్రదాయ వస్త్రధారణలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలను, మన దేశ సంస్కృతిని గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు స్లో బైక్ రేస్, రంగోలి, గాలిపటాలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాసు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.20లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

టీటీడీ మాజీ సీవీఎస్వో దామోదర్ తన కుటుంబ సభ్యులైన ఈ.కృష్ణకాంత్, యస్.అజయ్ చౌదరిల పేర్ల మీదుగా శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం చెరో రూ.10లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి తిరుమలలోని టీటీడీ అదనపు ఈఓ క్యాంపు కార్యాలయంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



## జిల్లాలో జనగణన పక్కాగా నిర్వహిస్తున్నాం : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో జనగణన కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించడానికి ప్రణాళికల అమలు చేయుచున్నాము అని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఇంచార్జ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎస్.ఎస్.రావత్‌కు వివరించారు. మంగళవారం అమరావతి నుండి ఇన్చార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో జనగణన కార్యక్రమాల అమలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ సర్వేకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు ఆరు నెలల నుంచి ఎడాది పాటు జరిగే ఈ ప్రక్రియకు కాగిత రహితంగా డిజిటల్ యాప్ ద్వారా జనగణన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లా నుంచి వివరణ కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ముఖ్య జనాభా లెక్కల అధికారిగా కలెక్టర్ గా నేను వ్యవహరించడం జరుగుతుందని అదనపు జనాభా లెక్కల అధికారిగా జేసీ, నియమించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా జనాభా లెక్కల అధికారిగా డిఆర్ఓ నియమించడం జరిగిందని, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి, జడ్పీ సీఈవో, సర్వే శాఖ ఏడీ, పంచాయతీరాజ్ అధికారి, జిల్లా ఫారెస్టు ఆఫీసర్ను జిల్లా అదనపు జనాభా లెక్కల అధికారులుగా నియమించడం జరిగిందని వివరించారు. సమర్థంతంగా జనగణ జనగణన ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి, సెక్షన్ సూపరిటెంట్ పద్మజ పాల్గొన్నారు.



## సంక్రాంతి సందర్భంగా ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలి

**డిఎస్పీ గీతా కుమారి**

**గూడూరు, మేజర్‌న్యూస్:**

పండుగల సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని గూడూరు డిఎస్పి గీతాకుమారి సూచించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు పైన కరెంటు వైర్లు చూసుకొని ఎగురవేయాలి పక్కన పెద్దలు తప్పనిసరిగా ఉండాలన్నారు. పండుగకు సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు ఇంటిలో విలువైన ఆభరణాలు ఉంచవద్దు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. భోగిమంటలకు ఆకతాయిలు ఎవరైనా ఇతర ఆస్తులను ధ్వంసం చేసి భోగిమంటలు వేస్తే వారిపై కఠిన చర్యలు తీసు కుంటాము తెల్లవారుజామున మహిళల ముగ్గు వేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలో పరిమితికి మించి ఎక్కువ మందితో ప్రయాణం చేయవద్దు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.



# ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవని చిత్తూరుకు విస్తరణ

**సీహెచ్‌సీలో డిజి నెర్వ్ సెంటర్‌ను ప్రారంభం**

**నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన**

**నారావారిపల్లెలో స్కిల్ బిల్డింగ్ సెంటర్ సహా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**సంక్రాంతి పండుగ వేళ స్వగ్రామం, తిరుపతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలట్‌గా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ డిజిటల్ హెల్త్ రికార్డుల సేవల్ని చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లె లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సంజీవని ప్రాజెక్టును





విస్తరించేలా డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబ సభ్యులతో సహా నారావారిపల్లెకు వెళ్లిన సీఎం ఇవాళ స్వగ్రామం సహా తిరుపతిలో వేర్వేరు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నారావారిపల్లెలో రూ.4.27 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే స్వగ్రామంలో యువతనైపుణ్యాలు పెంచేలా రూ.1.4కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. దీంతో పాటు రూ.77 లక్షలతో ఎ.రంగంపేట- భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వరస్వామి ఆలయం వరకూ నిర్మించిన నూతన రహదారిని కూడా సీఎం ప్రారంభించారు. 30 పడకల నుంచి 50పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీలో రూ.7.5కోట్లతో నిర్మించిన యూత్ హాస్టల్, రూ.5కోట్లతో నిర్మించిన మహిళా హాస్టల్‌ను సీఎం ప్రారంభోత్సవం చేశారు.

**నీటి తరలింపు ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన**

నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్‌కెనాల్ నుంచి కల్యాణిడ్యామ్‌కు, మూలపల్లి చెరువు సహా మరో 4చెరువులకు నీటిని తరలించే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పశువుల వసతి నిర్మాణానికి కూడా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6కోట్లతో కేంద్రీకృత పరిశోధనా ల్యాబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5.03కోట్లతో అకడెమిక్ బిల్డింగ్ 2వ అంతస్తు నిర్మాణానికి, రూ.2.91 కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.











## నారా భువనేశ్వరమ్మను కలిసిన కుప్పం నేతలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కుప్పం తెలుగుదేశంపార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. కుప్పం టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కు నత్తం మణి, జెకె సంతోష్, గిరిధర్, బాలు, మంజు, కనకరాజు భువనేశ్వరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉపాధి హామీ పథకంకు 100శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలి

**నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం నిధులు కేటాయించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడారు. ఇప్పటివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 100 రోజులు పని కల్పించే వారిని తెలిపారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అ జీవిక మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంకు నూరు శాతం నిధులు కేటాయించేదని అన్నారు.ప్రస్తుతం 60శాతం నిధులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. 40శాతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించేలా ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. 125 రోజులు పని కల్పించేలా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ పథకానికి పూర్తిస్థాయిలో కేంద్రప్రభుత్వం నూరు శాతం నిధులు మంజూరు చేయాలన్నారు. అలాగే పని కల్పించాలని కూలీలు అడిగిన వెంటనే ఉపాధి హామీ సిబ్బంది వారికి డిమాండ్ నోటీసులు ఇవ్వాలన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక పథకంలో పనులు కల్పించాలని కోరిన కూలీలకు డిమాండ్ నోటీసులు సిబ్బంది ఇచ్చేలా చూడాలన్నారు. వ్యవసాయాధికారి, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు పనులు మానుకుని తిరుగుతున్నారని అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె. సురేష్ బాబు,తహసిల్దార్ ఎం రాజేంద్ర, పలువురు కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.




## సంక్రాంతి పండుగ.. ప్రజల జీవితాలలో సంతోషదాయకం

**యాదమరి, మేజర్‌న్యూస్:** తెలుగువారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే పర్వదినాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకస్థానం. ఇంటిల్లిపాదీ సుఖ సంతోషాలతో నిర్వహించుకునే పెద్ద పండుగను ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని యాదమరి మండల కొనాపల్లి జనసేన పార్టీ సమన్వయకర్త రాజేష్ ఆకాంక్షించారు. మంగళవారం ఆయన సూర్యతో మాట్లాడుతూ దేశ నలుమూలల ఉన్న ప్రజలుసైతం అన్నిటికీ విరామం కల్పించి తమ స్వగ్రామాల చెంతకు వస్తారన్నారు. ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పర్వదినం మధుర జ్ఞాపకంగా నిలవాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మండల ప్రజలకు, పార్టీ నాయకులకు, అధికారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు, ప్రశాంత్, అరుణ్, నరేష్, సందీప్, అమర్నాథ్, పృథ్వీకిరణ్, మునస్వామి, వర్షిత్ పాల్గొన్నారు.



## గ్రామాల భవిష్యత్తుకు బాటవేసిన కూటమి ప్రభుత్వం

**రూ.1.07 కోట్ల రోడ్ల ప్రారంభంతో అభివృద్ధికి కొత్త దిశ**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. గుడిపాల మండలంలో రూ.1.07కోట్ల వ్యయంతో నిర్మించిన పలు సిమెంట్ రోడ్లను మంగళవారం సాయంత్రం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. 189 కొత్తపల్లి నుంచి ఎస్టీ కాలనీ వరకు రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, పేయనపల్లి రైల్వే ట్రాక్ నుంచి పేయనపల్లి హరిజనవాడ వరకు రూ.24 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, సీఎం కండిగ నుంచి తమిళనాడు సరిహద్దు లెప్రసీ కాలనీ వరకు రూ.58లక్షలతో నిర్మించిన రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాల్లో సరైన రోడ్డు సౌకర్యాలు లేవని గుర్తించామని, స్థానికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అభివృద్ధి పథంలో ఏ గ్రామాన్నీ వెనక్కి నెట్టబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి పయనంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, మాజీ జెడ్పిటీసీ సభ్యులు బాలాజీ నాయుడు, సుమతి, సింగిల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, తెదేపా ఉపాధ్యక్షులు ధనసింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ అనిల్ చౌదరి, గుడిపాల ఎంపీటీసీ గోళ్ళ హరిప్రసాద్, చందు రెడ్డి, సంగీత, గోపి, హరి, భాజపా మండల అధ్యక్షురాలు రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్‌నాయుడు, ఇతర అధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.





## ఓం శక్తి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు 22వ వార్డు తేనబండ, రాంనగర్ కాలనీ, 34వ వార్డు ధర్మరాజుల కాలనీ చెందిన ఓంశక్తి మాలధారణ భక్తులు మేల్మరువత్తూరు వెళ్ళి రావడానికి 'జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో నాలుగు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. మంగళవారం వేకువజామున ఈ బస్సులను కూటమి పార్టీల నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం శక్తి భక్తులు మాట్లాడుతూ, గత మూడేళ్లుగా తమ యాత్రకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి, అలాగే సంస్థ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కోడిపందేలు జూదాలు పాల్పడితే కఠిన చర్యలు



**యాదమరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న కోడి పందేలకు, పెకాటలకు యాదమరిలో ఆస్కారం లేదని స్థానిక ఎస్సై ఈశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్ లో మాట్లాడారు. తెలుగు వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ రానే వచ్చింది. అయితే ఆనవాయితీగా వస్తున్నా కోడి పందేలు, జూదం , జల్లికట్టు వంటి..ప్రాణ, మాన, ధన నష్టాలు కలిగించే పలు క్రీడలు మండలంలో నిషేధించబడ్డాయి అని అన్నారు. అటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అతిక్రమించిన వారికి చట్ట పరంగా కఠిన శిక్షలు ఎదుర్కొంటారని ఎస్సై పునరుద్ఘాటం చేసారు. ప్రజలు తమ సమీప ప్రాంతాల్లోని ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పండుగ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు రోడ్డు భద్రతను పాటించాలని సూచించారు. మండల ప్రజలు అటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోవాలని, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యానికి భరోసా

**– పాప సముద్రంలో 104 వైద్య సేవల కార్యక్రమం**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఉచిత రక్త పరీక్షలు, గర్భిణులకు ప్రత్యేక సేవలు పాప సముద్రం గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు 104 ఆరోగ్య సేవల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ సంధ్య హాజరై గ్రామంలోని బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సూచనలు, సలహాలు అందించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు రక్త శాతం (హిమోగ్లోబిన్) పరీక్షలు చేసి, ఐరన్ మాత్రలు, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పరీక్షలు చేయించుకోవాలని, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గ్రామ ప్రజలకు వివిధ రకాల చర్మ వ్యాధులు, స్క్రబ్ టైఫస్ తదితర సమస్యలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది విజయ, గిరిజ, రుక్మిణి ప్రభావతి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ రోజు పెద్దలకు తర్పణం వదలడానికి స్వర్ణముఖి నదిలో ఏర్పాట్లు సిద్ధం

**– దేవస్థానం ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌ని శ్రీకాళహస్తి హిందూ ధార్మిక మండలి సభ్యులు కలిశారు. సంక్రాంతి పండుగ రోజు పెద్దలకు తర్పణం వదలడానికి వచ్చిన వారికి రోడ్లపై తర్పణం వదలడం చాలా ఇబ్బందిగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రాఘవేంద్ర స్వామి దేవాలయం వెనుక వైపు ఉన్న స్వర్ణముఖి నదిలో ఏర్పాటు చేసి ఈ పవిత్ర కార్యక్రమానికి సహకరించగలరని కోరారు. వెంటనే దేవస్థానం ఛైర్మన్ స్పందించి స్వర్ణముఖి నది సమీపంలో ఆ ప్రాంతమంతా పరిశుభ్రత చేయించి, కార్యక్రమం నకు ఏర్పాట్లు చేయించడం జరిగింది. హిందూ ధార్మిక మండలి, పట్టణ ప్రజలు, ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నియోజవర్గం ఉనికి ప్రశ్నార్ధకంగా తయారైంది



**కోట, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తూ జరిగిన విభజనపై బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ ప్రధాన కార్యదర్శి మీజూరు మాధవ్ భావోద్వేగంగా స్పందించారు. మంగళవారం కోట లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గూడూరును జిల్లా చేయాలన్న లక్ష్యంతో ప్రతి మండలంలోనూ ర్యాలీలు, పోరాటాలు నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. అయితే, ప్రభుత్వం తీసుకున్న తుది నిర్ణయం మనిషి కడుపును చీల్చినట్టుగా ఉందని, మూడు మండలాలను ఒకవైపు, మరో రెండు మండలాలను ఇంకోవైపు విడదీయడం వల్ల గూడూరు ఉనికే ప్రమాదంలో పడిందని మండిపడ్డారు. మండల కేంద్రాల్లోని వ్యవస్థలన్నీ జిల్లాలకు పరిమితమైతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమం లో బహుజన నాయకులు పాలమల్లి, పనబాక హేమంత్, మీజూరు మురళి, భూపాతి మోహన్ సాయి, కుదురు కోటేశ్వరరావు, కొత్తూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

## భూగర్భ పారుదల సరిగాలేకపోవడంతోనే కలుషితం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా ట్రెజరీ కార్యాలయం వెనక ఉన్న మంచినీళ్ల గుంట నీటి వనరులు సరైన భూగర్భ పారుదల లేకపోవడం వల్ల ఉప పరిధిలో నీరు కలుషితం అవుతుందని కార్పొరేటర్ నరసింహ అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో ద్వారా ఆయన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై సీఎంఓ కార్యాలయ అధికారులు మంచినీళ్ల గుంట నీరు కలుషితంపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను వివరణ కోరారు. స్విమ్స్, బర్డ్ ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థాలు మంచినీళ్ళకుంటలో కలుస్తూ తాగునీరు కలుషితమవుతుందన్నారు. ఈ విషయంపై సంబంధిత స్విమ్స్, బోర్డ్ అధికారులకు మంచినీళ్ల గుంటను సందర్శించారు. సందర్శించిన ఆసుపత్రి అధికారులు తమకు సొంత ఇంజనీరింగ్ విభాగం ఉందని తెలిపారు. ఈ విషయంలో స్విమ్స్, బర్డ్ ఆసుపత్రులు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి రావని తెలియజేశారు. వారి డ్రైనేజీ వ్యవస్థను పరిష్కారానికి సొంత ఇంజనీరింగ్ విభాగం ద్వారా చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కళ్యాణి డ్యామ్ ఫిల్టర్ హౌస్ నుండి పైపింగ్ సిస్టమ్ ద్వారా నీటిని శుద్ధి చేసిన తర్వాత తాగునీటిని సరఫరా చేస్తోందని, సరైన పైప్ లైన్ నెట్‌వర్క్ సిస్టమ్ ద్వారా వార్డు నంబర్ 23, 24, 25, 28, 29, 30, 31, 32, 36, 38 లకు అందిస్తున్నామని తెలియజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ నీటి వనరులు చుట్టుపక్కల విద్యుత్ బోర్లను కలిగి ఉందని, ఏదైనా బాక్టీరియల్, ఇ-కోలి కోసం క్రమం తప్పకుండా పరీక్షిస్తామన్నారు. భవిష్యత్తులో ఏదైనా బోర్ బావులు కలుషితంగా కనిపిస్తే, వాటిని మూసివేసేందుకు కార్పొరేషన్ తక్షణ స్పందిస్తుందన్నారు.

**మంచినీళ్ల గుంటను భావితరాలకు అందించాలి:** ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన మంచినీళ్లగుంటను భావితరాలకు తెలిసేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పరిశుభ్రతతో మంచి "నీళ్ళ"ను ప్రజలకు అందించాలని గతంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీ స్టేట్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు పలుదపాలు ఫిర్యాదు చేశారు.

**మంచినీళ్ల గుంటను సందర్శించిన కలెక్టర్**

మంచినీళ్ల గుంట నీరు కలుషితమైందని గతంలో మంత్రి ద్వారా అందిన వినతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం మౌర్య ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మంచినీళ్ల గుంటను ప్రత్యక్షంగా సందర్శించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే గోవిందరాజు స్వామి విగ్రహం దుస్తిని పరిశీలించి పూర్వ వైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని మంత్రి సమీక్షంలో అధికారులకు కార్పొరేటర్ నరసింహ తెలిపారు. కార్పొరేటర్ నరసింహ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించి వెంటనే కలుషిత నీటికి గల కారణాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని, 70 వేల మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంగా చొరవ చూపాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు.

**మంచినీళ్ల గుంటపై సీఎంకు వినతి:** మంచినీళ్ల గుంట నీరు కలుషితమైందని గత పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కార్పొరేటర్ నరసింహ హెలిపాడ్ వద్ద వినతి అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

**మంచినీళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి:** మంచినీళ్లగుంటను భావితరాలకు తెలిసేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పరిశుభ్రతతో మంచి "నీళ్ళ"ను ప్రజలకు అందించాలని కార్పొరేటర్ నరసింహ కోరారు. డ్రైనేజీ, వ్యర్థాలతో కలుషితమైన మంచినీళ్లగుంటను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని 23 నుంచి 36 వార్డులు ప్రజలకు అండగా నిలవాలన్నారు.

## ఇల్లు కూల్చివేతపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సాయినగర్ పంచాయతీకి చెందిన పి. జలజాక్షి తన కుటుంబంతో కలిసి 2013 సంవత్సరం నుంచి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. అయితే ఈ నెల 3వ తేదీన అదే కాలనీకి చెందిన కవిత, చిట్టి అలియాస్ పీసీ పాయల్ తమ అనుచరులతో కలిసి వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. నోటీసులు లేకుండానే జేసీబీతో ఇంటిని పూర్తిగా కూల్చివేయడంతో, తమ కుటుంబం రోడ్డున పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులకు పోలీసులు కూడా అండగా నిలిచారని బాధితులు ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘానికి విన్నవించినట్లు తెలిపారు.

## కోడి పందాలు, మట్కా, పేకాట, గంజాయి విక్రయాలు చట్ట వ్యతిరేకం : టూటౌన్ సీఐ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జిల్లాలో కోడి పందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక క్రీడలపై సంపూర్ణ నిషేధం అని శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయం ముసుగులో జీవ హింసకు పాల్పడితే ఎట్టి పరిస్థితులల్లో ఉపేక్షించబోం. కోడి పందాలు, జూదం నిర్వహించినా, వాటికి స్థలాలు లేదా పొలాలు కల్పించినా, నిర్వాహకులు, పాల్గొన్న వారందరుపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, ప్రత్యేక పోలీస్ బృందాలు సహాయంతో జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగించబడుతుంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాలు మేరకు, సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు, పేకాట, మట్కా తదితర జూద క్రీడలు నిర్వహించడం, ఆడటం, ఆడించడటం చట్టరీత్యా నేరమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారన్నారు.

## మాజీ వీసి వి.మురళీధరశర్మ జయంతి

**– విశ్వవిద్యాలయానికి ఆయన సేవలు ఎనలేనివి – విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వి మురళీధర్ శర్మ నాలుగవ జయంతి అకాడమిక్ భవనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్కృత వర్సిటీ విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి హాజరై మురళీధర్ శర్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళీధర శర్మ విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారని, విద్యాపీఠం హోదా పొందేందుకు ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. చిన్నతనం నుంచి పిల్లలకు సంస్కృతం నేర్పాలని దృఢ సంకల్పంతో బాల కేంద్రాలు ఏర్పాటు చేశారు. సంస్కృతం పై ఆయనకున్న మక్కువ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

**అనాథలకు అన్న, వస్త్ర దానం:** జాతీయ సంస్కృత వర్సిటీ మాజీ విసి మురళీధర్ శర్మ జయంతిని పురస్కరించుకొని వారి శిష్య బృందం రుయా హాస్పిటల్ వద్ద 300 మందికి అన్నదానం చేశారు. అనాథలకు పేదలకు దుప్పట్లు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణరావు, ఇన్చార్జి ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ. రాధా గోవింద త్రిపాఠి, అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, విభిన్న విభాగాల అధ్యాపకులు, శిష్యులు, మిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.హెచ్.పి జిల్లా కార్యదర్శిగా బి.ఉమాపతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వ హిందూ పరిషత్ తిరుపతి జిల్లా కార్యదర్శిగా బాణావరం ఉమాపతి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం కర్నూలు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో దక్షిణాంధ్ర విశ్వహిందూ పరిషత్ సమావేశంలో దక్షిణాంధ్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి బాణావరం ఉమాపతిని నియమించినట్లు ప్రకటించారు. రాజకీయ పార్టీలకతీతంగా హిందుత్వాన్ని ఏకం చేయడమే విహెచ్పి లక్ష్యమని, ఆ దిశగా తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళతానని ఉమాపతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దాసరి మురళమ్మ, దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు, ఇతర ప్రాంత సబ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రాస్ – బాలాజీ బాల వికాస్ సంస్థ, చైల్డ్ ఫండ్ వారి ఆర్థిక సహకారంతో రేణిగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ మరియు ఎగ్జామ్ కిట్లను పంపిణీ కార్యమం చేపట్టారు. మండలంలోని గుత్తివారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల గురించి ఎక్కువగా ఆలోచించి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా సరైన ప్రణాళికతో సిద్ధమవ్వాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసాన్ని నిలుపుకొని, తమ ప్రతిభను సమర్థంగా ప్రదర్శించాలని హితవు పలికారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు విద్యసామాగ్రి పంపిణీ చేశారు. న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సబ్జెక్టుల వారీగా అందిస్తున్న స్టడీ మెటీరియల్స్ వల్ల విద్యార్థులు క్రమబద్ధంగా చదువుకునే అవకాశం కలుగుతుందని, దీని ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరిగి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ బి.బి.వి. ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, రేణిగుంట మండలంలోని 39 గ్రామాల నుంచి దత్తత కార్యక్రమంలో నమోదైన పిల్లల విద్యాభివృద్ధి కోసం సంస్థ నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా పాఠశాలను విడిచిపెట్టే అవకాశాలు తగ్గి, పిల్లల విద్యా ప్రగతి మరియు భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి శనివారం విద్యార్థులకు సామాజిక-- భావోద్వేగాల అభ్యసనంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, వీటి ద్వారా పిల్లల్లో స్వీయ అవగాహన, భావోద్వేగాల నియంత్రణ, ఇతరులను అర్థం చేసుకునే నైపుణ్యాలు మరియు మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రేణిగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 80 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ మరియు ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట చెంగాలమ్మ సేవలో బొజ్జల కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో శ్రీ శ్రీ శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయాన్ని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ తల్లి చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని కోరుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరు ఆ తల్లి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.

## కోడి పంద్యాలపై పోలీసులు కఠిన హెచ్చరిక



**తవణంపల్లి మేజర్‌న్యూస్:** తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఎస్సై డాక్టర్ నాయక్. ఎక్కడైనా కోడి పంద్యాలు లేదా జూదం నిర్వహిస్తే జంతు హింస నిరోధక చట్టం ప్రకారం నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాల నిర్వహణకు తోటలు, స్థలాలు ఇచ్చిన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఇప్పటికే గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా కోడి పందాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ప్రజలందరూ చట్టాన్ని గౌరవిస్తూ, ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని తవణంపల్లి ఎస్సై డాక్టర్ నాయక్ కోరారు.

## సంక్రాంతి భుభాకాంక్షలు తెలిపిన పొంక దంపతులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పత్రికా ప్రతినిధులకు స్వచ్ఛాంధ్ర కార్పొనేషన్‌ఖ మాజి ఛైర్‌పర్సన్ దంపతులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పారిశ్రామిక వేత్త శివ కుమార్ రెడ్డిలను పత్రికా ప్రతినిధులు పట్టణంలోని వారి నివాసంలో కలిసి సన్మానించారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పొణక దంపతులు విలేకరులతో ముచ్చటించారు. అనంతరం విలేకరులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రతినిధులు జమాల్, శివప్రసాద్, శరత్, మనో హర్ రెడ్డి, సురేష్, కిషోర్, నాని మంగళ్పూర్ శ్రీనివాసులు, నిరంజన్, నర్సింహారావు, కోటి పాల్గొన్నారు.

## గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోండి : ఎస్ ఈ



పెనుమూరు మేజర్ న్యూస్: గ్రామాల్లో నిర్వహిస్తున్న కరెంటోలు జన బాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లోకి వస్తున్న విద్యుత్ సిబ్బందికి సమస్య లు తెలిపి ప్రజలు పరిష్కారం చేసుకోవాలని చిత్తూరు ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ కోరారు. ఎస్‌పిడిసిఎల్ జన బాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం పెనుమూరు మండలం పులికల్లు గ్రామం లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన గ్రామస్తు లతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో రోజులుగా పరిష్కారం కాని సమస్య లను గుర్తించి పరిష్కారం కోసం అధికారుల గ్రామంలో పర్యటిస్తున్నామన్నారు. అనంతరం పులికల్లు గ్రామం లో విద్యుత్ అధికారులు పర్యటించారు. గ్రామం లో వోల్టేజ్ సమస్య ఉందని అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలని గ్రామస్తులు కోరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న విద్యుత్ పోల్స్ మార్చమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ శేషాద్రి రెడ్డి, ఏఈ తులసీ ప్రసాద్, ఎల్ఐ పదనాభనాయుడు, ఎల్ఎం రవి సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తాం

### – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థమస్



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మెదవాడ పంచాయతీ మిట్రిపల్లి గ్రామం వద్ద నిర్వహిస్తున్న ఎంపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంటు ను మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థమస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేశారు.. అనంతరం ఫైనల్ మ్యాచ్లో పెద్ద తయ్యూరు జట్టువిజేతగా నిలిచింది కార్వేటి నగరం మండలం గోపిశెట్టిపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థమస్ మొదటి బహుమతి పొందిన పెద్దతయ్యురు జట్టుకు నగదు 40000 రూపాయలు నగదును అందించారు అలాగే కప్పును కూడా అందించారు, రన్నర్‌గా నిలిచిన గోపిశెట్టిపల్లి జట్టుకు 20వేల రూపాయలు నగదు బహుమతి అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థమస్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలను క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆస్వాదించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడ అభివృద్ధి కోసం నియోజకవర్గ స్థాయిలో అతి త్వరలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జ్ రాజేంద్ర, టిడిపి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు ఎస్ఆర్ పురం మండలం సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, సాఫ్ట్వేర్ బాలు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, పుల్లూరు తరుగు బాబు, జలేంద్ర నాయుడు గజేంద్ర ఖాదర్ బాషా, సురేష్ గుండయ్య మునిరత్నం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే నెక్స్ట్ జెన్ పోస్టర్ ఆవిష్కరణ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బైరాగిపట్టెడలోని ఆర్కే వీక్ష ది స్కూల్లో ఆర్కే నెక్స్ట్ జెన్ పాఠశాల పోస్టర్ను అప్పుస్మా సంఘ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆపుస్మా అధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ విద్య మనిషి వ్యక్తిత్వాన్ని నిర్మించే శక్తి అని పేర్కొంటూ, విలువలతో కూడిన అభ్యాసం, సృజనాత్మక బోధన పద్ధతులు అత్యంత అవసరమని తెలిపారు. ఆర్కే నెక్స్ట్ జెన్ పాఠశాలలో విద్యార్థులలో విశ్లేషణా శక్తి, స్వతంత్ర ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎడ్యుకేషన్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, అపుస్మా జనరల్ సెక్రటెరీ రవీంద్రారెడ్డి, పద్మావతి హైస్కూల్ ప్రతినిది సుబ్రమణ్యం రెడ్డి, భాకరాపేట గీతాంజలీ స్కూల్ ప్రతినిధి గిరికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## 16న విశ్వంలో ఉచిత సైనిక్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్-2026కు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయని విశ్వం సైనిక్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షను ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నేపథ్యంలో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షకు ముందస్తు సాధన కల్పించే ఉద్దేశంతో ఈనెల 16 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు ఉచిత సైనిక్ స్కూల్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మోడల్ పరీక్ష 6, 9వ తరగతిలో సైనిక్ ప్రవేశాలకు అనుగుణంగా, అసలు పరీక్ష విధానం, ప్రశ్నాపత్రం సరళి ఆధారంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సన్నద్ధం కావడంతో పాటు, సబ్జెక్టుల వారీగా తమ లోపాలను గుర్తించి సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ మోడల్ పరీక్షకు ఎటువంటి ప్రవేశ రుసుము అవసరం లేదని స్పష్టం చేస్తూ, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ సైనిక్ స్కూల్ అడ్మిట్ కార్డ్ (హాల్ టికెట్) జిరాక్స్ కాపీని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## సరస్వతి శిశు మందిర్‌లో సంక్రాంతి సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి శిశు మందిర్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ జూనియర్ మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ పి. సుధాకర్ ముఖ్య వక్తగా పాల్గొని, విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క సాంస్కృతిక విలువలు, భారతీయ సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. డాకె వెంకట్రామన్ అతిథిగా హాజరై, విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ కలిగి ఎదగాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి పండుగకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. చివరగా ప్రసాదాలు పంపిణీ చేశారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల ప్రబంధాకరిణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

## కుర్చివేడు టీడీపీ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబును పరామర్శించిన ఎమ్మెల్యే గురజాల

**– త్వరగా కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించిన చిత్తూరు శాసనసభ్యులు**

**– ఎమ్మెల్యేకు ముందుస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ నీలకంఠం నాయుడు, పార్టీ కార్యకర్త శోభన్ బాబు**



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు మండలం, కుర్చివేడు పంచాయతీ, కుర్చీ వేడు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుర్చివేడు పంచాయతీ పర్యటనలో భాగంగా మాజీ వైస్ ఎంపిపి, మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ నీలకంఠం నాయుడు ఇంటికి వెళ్ళారు. ఈ సందర్భంగా నీలకంఠం నాయుడు కుమారుడు, టిడిపి కార్యకర్త శోభన్ బాబును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు. అలాగే వృద్ధాప్యంలో ఉన్న పార్టీ కురువృద్ధుడు నీలకంఠం నాయుడు, ఆయన కోడలు, శోభన్ బాబు సతీమణి బిందు వారి కుటుంబ సభ్యులకు సంబంధించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నీలకంఠం నాయుడు, ఆయన కుమారుడు శోబన్ బాబు తెలుగు దేశం పార్టీకి ఎనలేని సేవలందించారనీ గుర్తు చేసిన ఎమ్మెల్యే,, భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధి కోసం ఇదే వరవడితో పనిచేయాలని ఆయన సూచిస్తున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారికి తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ క్రమంలో నీలకంఠం నాయుడు, ఆయన కుమారుడు శోబన్ బాబు, సతీమణి బిందు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కు ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు.. తెలిపారు. చిత్తూరు నియోజకవర్గ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గురిజాల జగన్ మోహన్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసా వాచా కర్మణా దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు నీలకంఠం నాయుడు, శోభన్ బాబు, ఆయన సతీమణి బిందు తెలియజేశారు.

# ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన సీఎం చంద్రబాబు నాయుడు

### ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు తన స్వగ్రామమైన నారావారిపల్లికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. టిటిడి కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి పోటీల నిర్వహించేందుకు అక్కడికి విచ్చేసిన ముఖ్యమంత్రి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజలు చెప్పే సమస్య విని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నానికి సమస్యను తెలిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వెళ్లి వెళితే పత్రం స్వీకరించి వారి సమస్య తెలుసుకొని వారి యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు. కొంతమందిని



పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించారు. మీకు నేను అండగా ఉంటాను అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను యాదమరి మండల తహసీల్దార్ పార్థసారథి మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, మండల సర్వేయర్ తులసి వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు సూర్య ప్రతినిధి ఫైరోజ్ భాష పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి-మంత్రి కందుల దుర్గేష్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ బలోపేతానిక కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఫ్లెమింగోఫెస్టివల్ 2026 మూడవ రోజు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన నాయుడుపేట పట్టణంలోని జనసేనపార్టీ కార్యాలయానికి విచ్చేసారు. నాయుడుపేట ఎఎంసి చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్చార్జి ఉయ్యాల



ప్రవీణ్ ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి కందులదుర్గేష్‌కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నియో జకవర్గస్థాయిలో నాయుడుపేట పట్టణంలో భారీ స్థాయిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన నియోజకవర్గఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, సీనియర్ జనసేనపార్టీ నాయకులు అట్ల కృష్ణారావులను అభినందించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొట్టేసాయి, కమిటీ సభ్యులు పగడాల మురళి, జనసేనపార్టీ నాయకులు గిండి సతీష్, మల్లాం విజయ్, బాలు శెట్టి, సుమతీరావు, శ్రీను, జ్యోతిష్, రెడ్డి శ్రీనివాస్, తాటిపర్తి శోభన్, సుగున్, ప్రభు, మహేష్, వీర మహిళలు రోహిణి, హేమ, సల్మా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# భోగి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి ముగ్గులతో అలరారుతున్న తెలుగు లోగిళ్లలో భోగి పండుగ జరుపుకుంటున్న తెలుగు ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. దేదీప్య మానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీకుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ఆశావహ దృక్పథంతో సాగే మీ ఆలోచనలు సాకారం కావాలని, అందుకు మీకు అండగా ఉంటానని తెలియచేస్తున్నాను. మీ జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ, మరొక్కమారు అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.

# ఎస్వీయూలో నూతన భవనాలను ప్రారంభించిన సీఎం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో పలు నూతన భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. బుధవారం నారావారి పల్లెలో ఏర్పాటు చేసిన వర్సిటీఅభివృద్ధి కార్యక్రమాలకు చెందిన



శిలాఫలకాలను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎస్వీయూలో రూ. 7. 5కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ. 5కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్ను ప్రారంభించారు. వర్సిటీ పరిశోధన, ఆవిష్కరణల కోసం రూ. 6కోట్లతో సెంట్రల్అడ్వాన్డ్ పరిశోధన ల్యాబ్‌కు, విద్యా మౌళిక వసతులల్లో భాగంగా రూ. 5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ రెండవ అంతస్తుకు, రూ. 2.91కోట్లతో చేపట్టే ప్రహరీ గోడ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వియూ విసి ప్రొఫెసర్ నర్సింగరావు, రెక్టార్ ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు, ఇంజనీర్ తాండవి కృష్ణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలకు విశేష స్పందన

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన ముగ్గులపోటీలకు విశేష స్పందన లభించింది. తుమ్మలగుంట గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు





వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆలయం ముందు ప్రత్యేక అలంకరణగా నిలిచాయి. ఆ ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుబ్బిరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# డీటీసీలో భోగి, సంక్రాంతి సంబరాలు

### ట్రైనీ కానిస్టేబుళ్లతో పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలోని డిటిసి ట్రైనింగ్ సెంటర్‌లో భోగి, సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీల్లో విజేతలైన ట్రైనీ కానిస్టేబుళ్లకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిటిసి డి.ఎస్పీ జె.రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలీ బాల్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్స్, షాట్‌పుట్, సంప్రదాయ ఆటలతో ట్రైనీలు తమ ప్రతిభను ప్రదర్శించారు. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టుభావన పెంపొందించడంలో ఇటువంటి కార్యకలాపాలు ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. భోగి మంటల చుట్టూ ట్రైనీలు సంప్రదాయ విధానంలో సంబరాలుజరుపుకుంటూ భోగి, సంక్రాంతి శుభా కాంక్షలు" తెలియజేశారు. శిక్షణ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ వృత్తి బాధ్యతతో కూడిన సేవ. శిక్షణ సమయంలోనే క్రమ శిక్షణ, నైతిక విలువలు, ప్రజల పట్ల మర్యాద అలవాటుకావాలి. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రజలరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి, చిత్తూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ట్రైనీలను ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ డా.తరుణ్ పహ్వా, అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్), ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, ఆర్ఐ వీరేష్ పాల్గొన్నారు.








## ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల ప్రజలందరికీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి ముగ్గులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నానని తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. సంప్రదాయ విలువలు కాపాడుతూ ప్రజలంతా ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని కోరారు.



## వైభవంగా కాలభైరవ అభిషేకం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కాలభైరవ స్వామి స్వామికి మంగళవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకములు, హారతులు, దూప దీప నైవేద్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## మండల ప్రజలకు భోగి శుభాకాంక్షలు

**ఓజిలి,మేజర్ న్యూస్:** దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు కొత్త వెలుగులు తేవాలని సంక్రాంతి పండుగ సందర్భంగా ఓజిలి మండల ప్రజల కు అధికారులకు ప్రజాప్రతినిధులకు, తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అక్క చెల్లెమ్మలకు మీడియా మిత్రులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దారఅంకయ్య. మన సంస్కృతి, సంప్రదాయాలు, సొంతగ్రామాలపై మమకారానికి సంక్రాంతి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.



## మండల ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు



**ఓజిలి,మేజర్‌న్యూస్:** భోగి, సంక్రాంతి కను సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషంగా గడపాలని దేదీప్యమానంగా వెలిగే భోగిమంటలు మీకు కొత్త వెలుగులు తేవాలని సంక్రాంతి పండుగ సందర్భంగా ఓజిలి మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు, తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అక్క చెల్లెమ్మలకు మీడియా మిత్రులకు తిరుపతి పార్లమెంట్ బిసిసెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## మండల ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

**ఓజిలి,మేజర్‌న్యూస్:** భోగి, సంక్రాంతి కనుమ సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషంగా గడపాలని దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు కొత్త వెలుగులు నింపాలని సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు,ఓజిలి మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ,అభిమానులకు, అక్క చెల్లెమ్మలకు మీడియా మిత్రులకు మాచవరం సర్పంచ్ ఓజిలి మండల వైకాపా మహిళా అధ్యక్షురాలు పిండుకూరు మౌనిక రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీఎం చంద్రబాబును కలిసిన కంచర్ల శ్రీకాంత్

**కుప్పం,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు తన కుటుంబసభ్యులతో స్వగ్రామమైన నారావారి పల్లికి చేరుకున్న విషయం విధితమే... దీంతో ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం నారావారిపల్లికి చేరుకొని ముఖ్యమంత్రి దంపతులకు, మంత్రి నారా లోకేష్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు కుప్పంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం గురించి తీసుకుంటున్న చర్యల గురించి ప్రభుత్వ విప్, కంచర్ల శ్రీకాంత్‌తో చర్చించారని సమాచారం.





## మేరీ అనాథ వృద్ధాశ్రమంలో దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం తన తల్లిదండ్రులైన అత్తికాయల సుబ్బరామయ్య, జ్ఞానమ్మల జ్ఞాపకార్థం దుస్తులు, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 14 ఏళ్లుగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు,నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. వృద్ధులను ఆదుకునే భాగంలో తన వంతు సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చిరువెళ్ళ ముని రాజా, గుంటూరు లక్ష్మయ్య,దగ్గోలు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.





## ఎస్ఐను సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండల సబ్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నవీన్ బాబును జనసేన పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అజయ్, శరత్, శంకర్, యుగంధర్, మధు, విక్కీ, వంశి, శివ పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్సీపి వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ కోలార్ వెంకట ప్రకాష్ అన్నారు. వెదురుకుప్పం మండలం సిఆర్ కండ్రిగ గ్రామంలో సెటిల్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పండుగలు బంధాలను బలోపేతం చేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఢిల్లీ, టీచర్ శ్రీరాములు, గౌరవ అతిథి పుత్తూరు పురంధర్ రెడ్డి, మధు, చిరంజీవి, బాల,, రమేష్, సురేష్ పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమర్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం రాయలపేటలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీపం పథకాన్ని దేశంలోనే మొట్ట మొదటగా చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేశారని, ప్రస్తుతం దీపం పథకం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. అనంతరం చెత్త సేకరణ బండ్లను ప్రారం భించారు. మహిళలను ఆర్థిక, సామాజిక, ఆరోగ్యపరంగా ముందుకు తీసుకొస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని,కుటుంబం బాగుంటే ఊరు బాగుంటుందని, ఊర్లు బాగుపడితే దేశం బాగుపడుతుందని పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలకు పొదుపును అలవాటు చేశామని,అదే ధోరణితో మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దాలని చంద్రబాబు గారు ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తూ మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగే కార్యక్రమాలు చేస్తున్నార న్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఐదేళ్లకు ఓ ప్రభుత్వాన్ని మార్చే నిర్ణయంతో అందరు నష్టపోతామని ప్రజలు దీన్ని గుర్తించాలన్నారు. రాయల పేట పరిసర ప్రాంతాలకు కూడా హంద్రీనీవా నీళ్లు తీసుకోచ్చేందుకు కృషి చేస్తున్నామని ఈ విషయమై ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందని త్వరలో కార్యరూపం దాల్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ తప్పిదాలతో పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి పారిపోయే పరిస్థితి సృష్టించారని అయితే నేడు పెట్టుబడులు తెచ్చేందుకు సీఎంతో పాటు మంత్రి లోకేష్ , ఇతర మంత్రులు పెట్టుబడుల వేటలో తీవ్రంగా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తేనే ఆదాయం పెరుగుతుంది తద్వారా మరిన్ని అభివృద్ధి,సంక్షేమ పథకాలను చేపట్టుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాయలపేట పరిసర ప్రాంతంలో నెలకొన్న సెల్‌టవర్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామనన్నారు. ప్రభుత్వ పరంగా చేయాల్సిన కార్యక్రమాలన్నీ పూర్తి చేస్తామని రాయల పేట మండల కేంద్రంగా ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతమని భవిష్యత్‌లో నియోజకవర్గాలు, మండలాలు పునర్విభజన అవుతున్నందున ఆ సందర్భంలో రాయలపేటను మండల కేంద్రంగా కేంద్రంగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సిబ్బందితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



